మెరుగైన వంట పొయ్యి మరియు సుస్థిర కాల్చిన బొగ్గు ప్రరంభయత్నం - PoA

ముఖ్యమైన ప్రాజెక్ట్ సమాచారం

ఈ కార్యక్రమ కార్యకలాపాల (ప్రోగ్రం ఒఫ్ అక్టివిటిఎస్, PoA) ప్రాథమిక లక్ష్యం భారతదేశంలో పర్యావరణ క్షీణత, పొగ మరియు గ్రీన్హౌస్ వాయువుల ఉద్గారాలను కలిగించే సాంప్రదాయ పొయ్యిల ప్రత్యామ్నాయంగా మెరుగైన వంట పొయ్యిలను (TLUD గ్యాసిఫైయర్ బయోమాస్ కుక్స్టవ్) ప్రవేశపెట్టడం. గ్రీన్హౌస్ వాయువుల తగ్గింపు కొరకు కార్బన్ నిధుల ద్వారా ఈ కార్యకలాపాలకు మద్దతు ఇవ్వబడతాయి, వీటిని పరిశుద్ధ అభివృద్ధి యంత్రాంగం (CDM) మరియు గోల్డ్ స్టాండర్డ్ కింద నమోదు చేయబడతాయి. ఈ ప్రాజెక్ట్ వివరణ రూపకల్పన సంప్రదింపులు మరియు స్థానిక మధ్యవర్తి సంప్రదింపుల సందర్భంలో వాటాదారులకు తెలియజేయడానికి ఉద్దేశించబడింది. ఈ సంప్రదింపులు గోల్డ్ స్టాండర్డ్ యొక్క ధ్రువీకరణ ప్రక్రియలో భాగం. గోల్డ్ స్టాండర్డ్, స్విట్జర్లాండ్లో గ్రీన్హౌస్ వాయు ఉద్గారాలను ఉన్నత పర్యావరణ మరియు సాంఘిక ప్రమాణాల ప్రకారం ఆదా చేసే ప్రాజెక్టులను ధృవీకరించే ఒక సంస్థ.

1. ప్రాజెక్ట్ వివరణ మరియు రూపకల్పన

PoA సాధారణంగా జీవపదార్థం (బయోమాస్) శక్తి సమర్థవంతమైన వంటని అనుమతించే వివిధ సాంకేతికతలకు వర్తిస్తుంది. మా ఆసక్తి TLUD గ్యాసిఫైర్ కుక్ స్టోవ్ వంటి మైక్రో గ్యాసిఫయర్ పొయ్యి యొక్క సాంకేతికత లో ఉంది. టాప్-లిట్ అప్-డ్రాఫ్ట్ (TLUD) టెక్నాలజీలో, ఎండు బయోమాస్ ఇంధనం ఒక నిలువు కంటైనర్ పైభాగంలో మండించబడుతుంది. సాధారణ పొయ్యితో పోలిస్తే TLUD కట్టెల మరింత పొదుపుకు అనుమతిస్తుంది మరియు అదనంగా బొగ్గు ఉత్పత్తి చేస్తుంది.



ఆకృతి 1: TLUD గ్యాసిఫైయర్ స్టవ్ టెక్నాలజీ

దీని రూపకల్పన ఇంధన మరియు క్లీనర్ కలుషితం లేని అగ్ని యొక్క సమర్థవంతమైన దహన శక్తిని నిర్ధారిస్తుంది, సాధారణ పొయ్యితో పోలిస్తే ఇది చాలా తక్కువ ఇంధనాన్ని ఉపయోగిస్తుంది. వేగవంతమైన వంట, సమయం మరియు ఇంధన ఆదా, శుభ్రమైన పెనములు, వంటగది గోడలు మరియు అంతర్గత వాతావరణం దీని ప్రయోజనాలు. TLUD స్టవ్లో కర్ర బొగ్గు మండించడం లేదు, కాబట్టి దీనిని ఇతర ప్రయోజనాల కోసం సేకరించవచ్చు

ఆకృతి 2: TLUD గ్యాసిఫయర్ పొయ్యిపై వంట

ఆకృతి 3 : TLUD గ్యాసిఫైయర్ పొయ్యి ద్వారా ఉత్పత్తి అయ్యిన బొగ్గు.

PoA అపరిమిత సంఖ్యలో పొయ్యిలను విక్రయించడానికి అనుమతిస్తుంది. ప్రస్తుతం, ఇప్పటికే రెండు గోల్డ్ స్టాండర్డ్ మైక్రోస్కేల్ ప్రాజెక్టుల (GS రిఫరెన్స్ నంబర్ 1296 మరియు 3024) క్రింద 6,000 TLUD పొయ్యిలు కార్యాచరణలొ ఉన్నాయి. పొయ్యిలు పంపిణీ భారతదేశం అంతటా జరగనున్నాయ్ అయితే కార్యక్రమాలు పశ్చిమ బెంగాల్లో ప్రారంభం కానున్నయి.

ప్రస్తుత ప్రాజెక్ట్ భాగస్వాములు:

సంప్రదింపు సమాచారం

శపిఎంట్ ఇన్ఫోటెక్ (Sapient Infotech):

మౌలిందు బెనర్జీ, sapientinfo1970@gmail.com; mob: +91 98301 92424

అట్మొస్ఫైర్ (atmosfair) GmbH:

కాట్రిన్ మిగోలాజేవ్స్కి (mikolajewski@atmosfair.de), www.atmosfair.org, బెర్లిన్, జర్మనీ

తాత్కాలిక సంస్థ నిర్మాణం

శపిఎంట్ ఇన్ఫోటెక్ (Sapient Infotech)వంట పొయ్యి యొక్క పంపిణీదారులుగా వ్యవహరిస్థు బొగ్గు సేకరణ మరియు అమ్మకాలను నిర్వహిస్థరు.
జర్మనీకి చెందిన లాభాపేక్ష లేని సంస్థ, అట్మొస్ఫైర్ (atmosfair), నిధులు సమకూరుస్తుంది మరియు కార్బన్ నిధుల కోసం సంబంధించిన కార్యకలాపాలను సమన్వయం చేస్తుంది

కింది రేఖాచిత్రం CPA1 కు వర్తించే PoA యొక్క ప్రస్తుతం ప్రణాళిక నిర్వహణ ప్రణాళికను సూచిస్తుంది.
ఈ నిర్మాణం ప్రతి CPA అనుగుణంగా సవరించబడుతుంది.


Atmosfair లేదా ఏ ఇతర పెట్టుబడిదారుడు
CERs
CDM మద్దతు
CME
సమన్వయం చేయు
స్టవ్ సబ్సిడీ
స్టవ్ తయారీదారుడు
పర్యవేక్షణ సమాచారం
CERS హక్కులు
స్టవ్
స్టవ్ పంపిణీదారుడు
సమన్వయం చేయు
బొొగ్గు పర్యవేక్షణ
ఇంధనం లేదా పునరుత్పాదక బయోమాస్ సరఫరాదారుడు
స్టవ్స్ పర్యవేక్షణ
బొొగ్గు పర్యవేక్షణ
బొొగ్గు నియోగదారులు/రిటైలర్లు
సరఫరా
పత(క బొొగు వికయాలు
స్టవ్ వినియోగదారులు

PoA ప్రాజెక్ట్ కార్యాచరణల యొక్క నిబంధనలు

1. ప్రతి ప్రాజెక్ట్ కార్యాచరణ భారతదేశంలో ఉండాలి.
2. ప్రతి ప్రాజెక్ట్ కార్యాచరణలో స్టవ్స్ కోసం ఒక ప్రత్యేకమైన సంఖ్యా వ్యవస్థ వర్తించబడుతుంది
3. ప్రాజెక్ట్ యాక్టివిటీ ఒక స్వతంత్ర CDM ప్రాజెక్ట్ కార్యకలాపంగా నమొదై ఉండ కూడదు మరియు ఏ ఇతర మరియు ఏ ఇతర PoAల కింద చెర్చబడినదై ఉండకూడదు. మరియు ఇది రద్దు చెయబడిన ప్రాజెక్టు కార్యకలాపంగా ఉండకూడదు.
4. సాంకేతిక అవసరాలు:
   - ఈ PoA కింద ఉన్నప్రాజెక్టులు కనీసం 20% ఉష్ణ సామర్థ్యంతో ఉన్నపొయ్యిల పంపిణీలో వ్యవహరించను. నూతన పొయ్యిని పొందటానికి ముందు పునరుత్పాదక కాని బయోమాస్ను ఉపయోగించిన ఇళ్లకు మాత్రమే పొయ్యిలు సరఫరా చెయబడును.
   - PoA ప్రకారం బొగ్గును ఉత్పత్తి చేస్తున్నప్పుడు, అది మైక్రో గ్యాసిఫైర్ స్టవ్స్ యొక్క ICS లో తప్పనిసరిగా ఉత్పత్తి చేయబడాలి, బలవంతపు ఉష్ణప్రసరణకు సహాయక శక్తి లేదా పంఖాలు కోసం సహాయక విద్యుత్ వినియోగం లేకుండా ఉండాలి.
   - కర్ర బొగ్గు వినియోగదారులుగా (i) కుటుంబాలు లేదా (ii) చిన్న మరియు మధ్యతరహా సంస్థలు (SMEs); లేదా (iii) కర్ర బొగ్గు మార్కెట్స్ పనిచేసే కుటుంబాల సమూహం (ఉదా. చార్కోల్ వినియోగించే పట్టణ ప్రాంతాలు) ఉండాలి. తుది వినియోగదారులుగా భారీ స్థాయి పరిశ్రమలు ఉండకూడదు.
5. ఏ ప్రాజెక్ట్ కార్యాచరణ ప్రారంభ తేదీ PoA ప్రారంభ తేదీకి ముందు ఉండకూడదు.
6. అడిష్నలిటి (Additionality) గుర్తింపు పొందాలి అంటే ప్రాజెక్ట్ కార్యాచరణ మైక్రోస్కేల్ CDM యూనిట్లు, ఇచ్చిన మైక్రోస్కేల్ ప్రమాణాల పరిధిలోఉండాలి.

7. ప్రాజెక్ట్ కార్యాచరణల బృందం కోసం ప్రాజెక్ట్ కార్యాచరణ స్థాయిలో స్థానిక మధ్యవర్తి సంప్రదింపులు నిర్వహించబడతాయి. ఇలాంటి సాంఘిక ఆర్థిక పరిస్థితుల్లో ప్రతి ప్రాజెక్ట్ కార్యాచరణను అమలు చేస్తారు. మధ్యవర్తి సంప్రదింపు వెంటనే CPA స్థాయిలో పునరావృతమవుతుంది:
    - పశ్చిమ బెంగాల్ వెలుపల చేరే సరిహద్దుతో ఒక ప్రాజెక్ట్ కార్యాచరణ చేర్చబడుతుంది, లేదా
    - ఒక ప్రాజెక్ట్ కార్యాచరణలో, TLUD టెక్నాలజీ లేదా మరొక స్టవ్ సాంకేతికత వర్తించబడుతుంది
8. CME మరియు ప్రాజెక్ట్ కార్యాచరణ ఆపరేటర్లు (CMEకు విభిన్నంగా ఉన్న సందర్భంలో) ప్రభుత్వ నిధుల విషయంలో, అధికారిక అభివృద్ధి సహాయం యొక్క మళ్లింపు లేదని నిర్ధారిస్తుంది
9. టార్గెట్ గ్రూపులు పునరుత్పాదక కాని బయోమాస్తో వంట చేసె సాధారణ పొయ్యి యొక్క వినియోగదారులు. అదనంగా, టార్గెట్ గ్రూపులు బొగ్గు యొక్క వాడుకదారులు కావచ్చు: (i) కుటుంబాలు లేదా (ii) చిన్న మరియు మధ్యతరహ్ సంస్థలు (SMEs); లేదా (iii)ఒక బొగ్గు మార్కెట్ ద్వారా పనిచేసే కుటుంబాల సమూహం, కాని భారీ పరిశ్రమలు కాకూడదు.
10. పంపిణీ యంత్రాంగం CME, ప్రాజెక్టులలో పాల్గొనేవారు లేదా శపిఎంట్ ఇన్ఫోటెక్ (Sapient Infotech) వంటి ప్రాంతీయ భాగస్వాముల ద్వారా పొయ్యిలు మరియు బొగ్గు ప్రత్యక్ష పంపిణీ చేయబడతాయి.
11. ప్రాజెక్ట్ కార్యాచరణ నుండి కర్ర బొగ్గును స్వీకరించే నిర్దిష్ట ప్రాజెక్ట్ కార్యాచరణలో ఉన్న కర్ర బొగ్గును పొందే వినియోగదారులకి అంతిమ వినియోగదారులకి, యు.యస్.ఎఫ్.సి.సి.సి. యొక్క క్లీన్ డెవలప్మెంట్ మెకానిజంలో (CDM) PoA యొక్క CME కు ఉద్గార తగ్గింపులను సొంతం చేసుకునే హక్కులను రద్దు చేసింది.

2. ప్రాజెక్ట్ యొక్క సామాజిక, ఆర్థిక మరియు పర్యావరణ ప్రయోజనాలు మరియు ప్రభావాలు

భారతీయ గ్రామీణ జనాభాలో భారీ భాగం బయోమాస్ ను వంట ఇంధనముగా ఉపయోగించే సంప్రదాయ మట్టి పొయ్యిపై ఆధారపడి ఉంది. సులభ లభ్యత మరియు భరించగలిగే స్థోమత వంటి బలమైన అనుకూలతలు ఉన్నప్పటికీ, సంప్రదాయ బయోమాస్ పొయ్యిల వాడకంలో కొన్ని ముఖ్యమైన ప్రతికూలతలు ఉన్నాయి -

- ఇంధన కలప సేకరణలో భాగంగా ప్రజలు చెట్లను నరికివేస్తారు, అది అటవీ నిర్మూలనకు దారితీస్తుంది.
- మహిళల మరియు పిల్లల జీవనోపాధి, విద్య వంటి ఉత్పాదక ప్రయోజనాలకు ఉపయోగపడే సమయం ఇంధన కలప సేకరణలో ఖర్చు అవుతుంది.
- సంప్రదాయ పొగ పొయ్యిలు శ్వాసకోశ వ్యాధులకు కారణమవుతాయి.
- అంతేకాకుండా వంట ఇంధనము యొక్క ముడి పదార్థంగా కర్ర బొగ్గు వినియోగం అటవీ వనరుల నిర్మూలనకు కారణమవుతుంది.

పర్యావరణ సంబంధమైన స్థిరత్వం, పంపిణీ సమానత్వం, శ్రేయస్సు, మరియు ఎవరికి నచ్చిన జీవనవిధానాన్ని వారే ఎంపికచేసుకోగల సామర్థ్యం కోసం ప్రత్యేకమైన చర్యలు చాలా అవసరమని భారతదేశంలోని అనేక ప్రాంతాలలో నిర్వహించిన అధ్యయనాలు సూచించాయి.

ఈ విషయాలన్ని పరిగణలోకి తీసుకొని, TLUD గ్యాసిఫయర్ బయోమాస్ కుక్-స్టవ్ ను భారతదేశ కుటుంబాలకు సబ్సిడీ వ్యయంతో అందించడానికి ఈ ప్రాజెక్టు ఏర్పాటు చేయబడింది. ఈ సమర్థవంతమైన పొయ్యిల కొనుగోలును సబ్సిడీ చేయడానికి ఈ ప్రాజెక్టు కార్బన్ ఆదాయాన్ని ఉపయోగించుకుంటుంది, తద్వారా వాటిని పేద ప్రజలకు అందుబాటులోకి తెస్తుంది.

అంతేకాకుండా, వండే ప్రక్రియలో ఉత్పత్తి చేయబడిన బొగ్గు యొక్క విక్రయం వినియోగదారులకు అదనపు ఆదాయమవుతుంది. ఈ ప్రాజెక్ట్ గృహాల నుండి బొగ్గును కొనుగోలు చేసి, రెస్టారెంట్ల వంటి వినియోగదారులకు విక్రయిస్తుంది,

దీని వలన భారీ పరిమాణంలో చెక్క నుండి ఉత్పత్తి అయ్యే సాంప్రదాయిక బొగ్గు వినియోగం తగ్గిపోతుంది. అదనంగా, PoA ఈ పొయ్యి వినియోగదారులకు ఇంధనం అందించే యోచనలో ఉంది; ఈ ఇంధనం బియ్యపు నూక గుళికల వంటి బయోమాస్ అవశేషాలతో ప్రత్యేకంగా తయారు చేయబడినది

TLUD యొక్క ముఖ్య ప్రయోజనాలు క్రింది విధంగా ఉన్నాయి:

1. వంట ఇంధనం గణనీయంగా ఆదా అవుతూ ఉంటుంది, తద్వారా వంట ఇంధనం సంపాదించేందుకు సమయం మరియు ద్రవ్య వ్యయాన్ని తగ్గిస్తుంది, అదనంగా అటవీ నిర్మూలన తగ్గించడం.
2. ఈ పొయ్యి యొక్క వాడుక చాలా సులభం మరియు పైరోలిసిస్ సాంకేతికతతో పనిచేయడం వలన మెరుగైన ఒక బయోమాస్ పొయ్యి లేదా LPG బర్నర్తో పోల్చగల మంటను ఉత్పత్తి చేస్తుంది.
3. దీని అధిక అగ్ని శక్తి కారణంగా వంట వేగవంతమవుతుంది. వంట సమయంలో మంటను పర్యవేక్షించ వలసిన అవసరం లేదు.
4. ఇది అంతర్గత వాయు కాలుష్యంను తగ్గిస్తుంది. అందువల్ల స్త్రీల మరియు పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.
5. స్టెయిన్ లెస్ స్టీల్ తో చేయటం వల్ల ఇది మన్నికైనది, శుభ్రమైనది మరియు తక్కువ నిర్వహణ అవసరమైనది.
6. ఇది ఉత్పత్తి చేసే కర్ర బొగ్గును సాధారణ బొగ్గు వలె ఉపయోగించవచ్చు.

వినియోగదారులకు ప్రత్యక్ష లాభాలే కాకుండా, ప్రాజెక్ట్ ఆర్థిక కార్యకలాపాలను ఉత్ప్రేరణ చేస్తుంది కాబట్టి సమాజానికి అదనపు ప్రయోజనాలు ఉన్నాయి:

- పెద్ద సంఖ్యలో స్థానిక రంగంలో సహాయకులు నియమించబడతారు
- వినియోగదారులు బొగ్గు అమ్మకం నుండి అదనపు ఆదాయాన్ని పొందవచ్చు

3. ప్రాజెక్ట్ యొక్క తాత్కాలిక సమయపట్టిక :

ఆగష్టు 2018: రూపకల్పన సంప్రదింపులు ప్రారంభం

ఆగష్టు 2018: స్థానిక ప్రజాభిప్రయ సమావేశం

ఆగష్టు 2018: ప్రజాభిప్రయ విశ్లేషణ ప్రారంభం

సెప్టెంబర్ 2018 (ప్రజాభిప్రయ సంప్రదింపులు తరువాత): TLUD పొయ్యిల పంపిణీ ప్రారంభం